# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.27.11.2018.**

## ఇంటి దొంగతనానికి పాల్పడిన పాత నేరస్థుడు అరెస్ట్

***అతని వద్ద నుండి రూ.7 లక్షలు విలువ చేసే 280 గ్రాముల బంగారం స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్ మరియు లా & ఆర్డర్ డిసిపి జోన్-1 శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్ గార్ల పర్యవేక్షణలో ఈస్ట్‌జోన్ ఏసిపి శ్రీ విజయ భాస్కర్ గారి ఆదేశాల మేరకు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు, అనుమానాస్పద వ్యక్తులు మరియు పగలు మరియు రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడే నేరస్థులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.27.11.2018న గన్నవరం క్రైమ్ పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ, గన్నవరం ఆర్.టి.సి బస్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న పాత నేరస్థుడిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు రాత్రి మరియు పగటి సమయంలో విజయవాడ నగరంలోని గన్నవరం, పటమట మరియు కృష్ణాజిల్లాలోని హనుమాన్ జంక్షన్, కైకలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో, పశ్చమగోదావరి జిల్లాలోని ఆకివీడు పోలీస్‌స్టేషన్ పరిధిలలో దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడి కావడంతో అతన్ని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు రూ.7,00,000/-లక్షల విలువ చేసే 280 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో...పశ్చమగోదావరి జిల్లా, ఏలూరు, ఆర్.ఆర్.పేట, పాములదిబ్బకు చెందిన దాసరి ఏసురత్నం అలియాస్ ఏసు(20) పాత నేరస్థుడు. ఇతనిపై విజయవాడ, పశ్చమగోదావరి జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్‌లలో దొంగతనం కేసులు నమోదు కాగా ఆయా కేసులలో అతన్ని అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగింది. ఇతనిపై ఏలూరు టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ సస్పెక్ట్ షీటు కలదు. నిందితుడు జైలు నుండి బయటకు వచ్చిన తరువాత తనకు ఉన్నటువంటి చెడు వ్యసనాలకు తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తన నేర ప్రవృత్తినిమానక మరలా దొంగతనాలు చేయాలని నిర్ణయించుకుని, ఈ క్రమంలో చెత్త కాగితాలను ఏరుకునే వాని వలే తిరుగుతూ పగలు మరియు రాత్రి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇళ్ళను మరియు తలుపులు తెరిచి ఉన్నటువంటి ఇళ్ళను నిశితంగా పరిశీలించి ఎవరికీ అనుమానం రాకుండా తాళాలను విరగకొట్టి దొంగతనానికి పాల్పడటం జరిగింది. ఈ నేపథ్యంలో నిందితుడు విజయవాడ నగరంలోని గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-3, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, మరియు కృష్ణాజిల్లాలోని హనుమాన్ జంక్షన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, కైకలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, పశ్చమగోదావరి జిల్లాలోని ఆకివీడు పోలీస్‌స్టేషన్ పరిధిలలో-1 మొత్తంగా 8 నేరాలకు పాల్పడటం జరిగింది.

జరిగిన దొంగతనంపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయా పోలీస్‌స్టేషన్‌లలో కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా పై నిందితుడిని ది.27.11.2018న విజయవాడ, గన్నవరం ఆర్.టి.సి బస్టాండ్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న పాత నేరస్థుడిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి సుమారు రూ.7,00,000/-లక్షల విలువ చేసే 280 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో చురుగ్గా వ్యవహరించి నిందితుడిని గుర్తించి అతన్ని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరచిన గన్నవరం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీధర్, ఎస్.ఐ. శ్రీ ఫ్రాన్సెస్ మరియు వారి సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించడం జరిగింది.

--xx--